# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౧. సంచిక ౬. కాకినాడ:—శనివారము, ౫, ఫిబ్రవరి, ౧౯౨౧. (5 1921) చందా సం॥ రు ౩. విడిసంచిక అ ౧.

## ఓమ్.

స్వామీ! నీవు స్వయంభువు. స్వతంత్రుడవు. దేశము నిన్ను బంధింపజాలదు. కాలము నిన్ను కబళింపజాలదు. సర్వమునకు అతీతుడవు. అట్లయ్యు నీవు సర్వాంతర్యామివె. దేశకాలబద్ధులనుగా మమ్ము నీవు గావించినను స్వాతంత్ర్యేచ్ఛను మాకు ప్రసాదించితివి. ఇచ్ఛయున్న యేమయ్యెను? మాకు మనోదాస్యము పోలేదు. పట్టి భీరువులమై నికృష్టదాసులమై కాలమును గడపుచున్నాము. ఎట్టిహీనత? ఎట్టిదీనత? మేము మనుజాధికారమునకు దాసులము? గ్రంథాధికారమునకు దాసులము? కామాదిశత్రువర్గాధికారమునకు దాసులము. ఈబహువిధాధికారములకు దోసిలియొగ్గి కేవలము బానిసలమైతిమి. దాస్యప్రవృత్తియే మాకు సహజమయ్యెను. దయానిధీ! ఒక్కసారి ఆ స్వాతంత్ర్యభానుని మా హృదయాకాశమునందు ప్రకాశింపనిమ్ము, మామనస్సును ఆవరించియున్న చీకటినంతయు చిమ్మివేయనిమ్ము. సహజస్వాతంత్ర్య తేజస్సుతో మాయాత్మను విరాజిల్లనిమ్ము. సకలశృంఖలములను త్రెంపుకొని మమ్ము ముందునకు సాగనిమ్ము. ఇది మా ప్రార్థన.

---

కూపస్థమైన మండూకమునకు ఆకూపమే లోకము. ఆకూపమే స్వర్గము. సరోవరమున చరించు మత్స్యమునకు తత్సరోవరమే లోకము, తత్సరోవరమే స్వర్గము. మహాసముద్రమున నోలలాడు తిమింగిలముయొక్క మహానందము ఆమండూకముగాని ఆ మత్స్యముగాని యెట్లు ఎఱుంగగల్గును? మనుష్యుడు స్వేచ్ఛాసంపన్నుడు. అతడు కేవలము స్వార్థపరుడై స్వకుటుంబమును పోషించుకొనుచు కూపస్థమండూకమువలె బ్రతుకవచ్చును. లేక ఒకింత పరార్థపరాయణుడై స్వసంఘాభివృద్ధికై యత్నించుచు సరోవరవిహారి యగు మత్స్యమువలె కాలముగడపవచ్చును. లేక స్వార్థత్యాగియై ధర్మబుద్ధితో లోకకల్యాణమునకై పనిచేయుచు మహాజలధియందు సంచరించు తిమింగిలము నిరుపమానందమును పొందవచ్చును. మానవుడా! నీవు ఉత్తమగతి కొఱకై యత్నింతువా? లేక క్షుద్రసౌఖ్యములతో తనివిచెంది కూరుచుందువా?

---

ప్ర:—బ్రహ్మోపాసన స్వరూపమెట్టిదో తెల్పుడు.

ఉ:—మనలోపలను వెలుపలను భగవంతుడు నిండియున్నాడను నిశ్చలమైన జ్ఞానమునుగల్గి, అతనియెడల గాఢమైన భక్తివిశ్వాసములను హృదయమున నిల్పి, అతని యిచ్ఛతో మనయిచ్ఛను నైక్యముచేసి సర్వకాల సర్వావస్థలయందును అతనితో నెడతెగని సంయోగము ననుభవించుటయే ఉపాసన. అట్లగుటంజేసి ఈ ఉపాసన ఏదోయొక కాలమునందు ఏదోయొకదినమునందు మాత్రమే చేయదగినది గాదు. మనము చేసెడు సకల ఆలోచనలయందును, పల్కెడు ఎల్లవాక్కులయందును, కావించెడు అఖిలకార్యములందును ఈ ఉపాసన సాధింపదగినదే. జీవితమునుండి ఉపాసన వేరుచేయదగినది కాదు. అయినను ఇట్టి ఉచ్చతరావస్థ విశేషసాధనమూలమున గాని లభ్యము కాజాలదు. నిష్ఠాపూర్వకముగా సంయోగమును సాధింపవలయును. అందుచే కాలనియమమును ఏర్పాటు చేసికొని ఈ ఉపాసనను నిత్యమును సలుపవలయును. పూర్ణాంగోపాసన మూడు ముఖ్యలక్షణములతో ఒప్పుచున్నది. (౧) ఆరాధనము (౨) ధ్యానము (3) ప్రార్థనము,

ప్ర:— ఆరాధన ధ్యానప్రార్థనముల నెట్లు జరుపవలయును?

ఉ:—భగవంతుని యొక్క ఒక్కొక్క స్వరూపమును గూర్చి మననము చేయుటయే ఆరాధనము. అతడు సత్స్వరూపుడు, జ్ఞానమయుడు, అనంతుడు, శాంతుడు, అద్వైతుడు, ఆనందస్వరూపుడు, అమృతుడు, శివస్వరూపుడు, శుద్ధుడు, అపాపవిద్ధుడు. ఈలక్షణములెల్ల బ్రహ్మసమాజోపాసనయందు ఉపయోగింపబడు ఈఆరాధనమంత్రమందు ఇమిడియున్నవి. "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ఆనందరూపమమృతం యద్విభాతి శాంతం శివమద్వైతం శుద్ధమపాపవిద్ధమ్" ఇట్టి సల్లక్షణసమన్వితుడగు ఆపరబ్రహ్మమును గూర్చి చింతింపగా చింతింపగా మనస్సు అతనియందు లగ్నమగును. తదేకధ్యానమందు మునిగిపోవును. హృదయము ఆనందభరితమగును. ఒక్కసారి ఇట్టి ఆనందమును అనుభవించినవాడు మరల మరల అట్టి అవస్థయే లభింపవలయునని కోరుట సహజమే గదా! అపుడు అతడు అంతర్ముఖుడగును. అట్టి విమలానందమును పొందుటకు ప్రతిబంధకములుగా నున్న తన సకలపాపలోపములగూర్చి తలపోయును. పశ్చాత్తాపతప్తుడగును, "నీవే నాగతి, నా శరణ్యము, నాదిక్కు" అని అతనిపాదములపైబడి ప్రార్థించును. ఇదియే ప్రార్థన.

విజ్ఞానవల్లరిపుష్పము ౪.

---

## మతసహిష్ణుత.

మతమనునది ప్రపంచమునందు గల మానవులకు ఆయామతముల ననుసరించి ముక్తి నిచ్చునదే గాక జాత్యాదిభేదం బెంచక సౌభ్రాతృత్వం బొసంగునది. ప్రపంచమునందు గల మతములన్నియు ఆయా మతకర్తలయొక్క అనుభూత ఉత్తమ మార్గములు. ఆ మతకర్తలు తమ మతవిషయములలో నెన్నియో సిద్ధాంతములు జేసి తమయొక్క జీవితమంతయు మతమను విషయముక్రిందనే ధారపోసినారు. మతములు మతభేదము లెన్నియున్నను ముఖ్యముగా నీతిలేనివి అవి కొరగావు. యీనీతివిషయక వాక్యములు అన్నిమతముల వారు అంగీకరించియే యున్నారు. యీనీతివిషయమును పాటింపక పరమత సహిష్ణుతలేక నీతివర్జితులయి యితర మతమునం గల సిద్ధాంతముల నపసిద్ధాంతములుగ జేయుటకును వారినాక్షేపించుటకును వీరు సమకట్టెదరు. ఒక మతమునుగాని ఒక దైవమునుగాని స్తుతించుచు వేరొక్కమతమును దైవమును నిందించుట మతాభిమానమని కొందరి యభిప్రాయము. అది కేవలము భ్రాంతిమాత్రమే. కొన్ని సిద్ధాంతములు యుక్తులు కేవలము వాదించువాని ప్రౌఢసామర్థ్యము మీదనే యుంటున్నవి. వారికి క్రమమైన యుక్తి చెప్పలేనివారు తెలివితక్కువవారుగా భావించి తమ మతధర్మములను బోధించి అందు వీరిని జేర్పజూతురు. సర్వులకును పరమాత్మయొక్కడే. అయినను భ్రాంతిచే వానిని వేర్వేరుగా భావించి పూజించుచున్నారు, ఏకమైన కనకము బహుభూషణములైన తెరంగున. వీని కధిష్ఠానము బంగారమేగాని భూషణావళిగాదు. అట్లే పరమాత్మ సకల చరాచరాది సమస్తవస్తువులందు నిండియుండి తన అనంతకల్యాణ గుణముచే సర్వులయొక్క అంతరంగమందు ఆనందరూపమున ప్రతిబింబించుచున్నది. అప్పుడు స్వభావసిద్ధవస్తువులను ప్రకృతి సామ్యమును వాటియందు గల అమలస్వభావముతో ఏకీభవించి యెట్టి ఆనందమును అప్రయత్నముగ మన కొసంగుచున్నదో అనుభవజ్ఞుల కది విదితము. యిందులకు తార్కాణముగా రవీంద్రుడెన్ని గీతములను ప్రకృతిపరముగా రచించి ప్రకృతితో నానందించి ప్రకృతితో తాదైక్యమగుచు ఆ ప్రకృతియందే పరమాత్మను దర్శించుచు అనుసంధించుచు ఆనందించుచున్నాడు. ప్రకృతివిలీనమైన యాపరమాత్మను ఎన్నివిధములచే భజింపరాదు, పూజింపరాదు, గానము చేయరాదు, ఆరాధించరాదు? యిది అంతయు భక్తునియొక్క భావోద్రేకమందు స్ఫురించుచు మిళితమగుచుండును. వేయేల వీడు ఆపరమాత్మయొక్క సామ్యత్వమును ఎంతెంత పొందుచున్నాడో వీని ఆనందపారవశ్య మంతంతధికమగుచుండును. అట్టి వానికి సర్వము ఏకరసముగానే యుండును. మామతమెక్కువ మామతాచరణము లెక్కువయని వారు తలంచరు. యీవిషయమున రామకృష్ణ పరమహంసగారిని అనుసరింతము. వారు సర్వమతధర్మములను గుర్తెరింగి ఏమతమును వారు విడనాడలేదు; దానిని తృణీకరించలేదు. రామతీర్థస్వామి, వివేకానందస్వామి మొదలయిన ఆధునిక మహాపురుషులు మతవైషమ్యమును ఎచ్చటను జూపలేదు. ఏమార్గము ఋషులచే ఆచరింపబడుచుండునో ఆమార్గమును రామమోహనుడు పునరుద్ధరించెను. గాని నూతనముగా యీ మహాపురుషు డెచ్చటనుండియు తీసికొనిరాలేదు. ఆధర్మములు మన కశ్రుతములు అపూర్వములుగావు.

ప్రార్థనసమాజము, పళాస. — శిరపూరి భాస్కరనరసింహరాజు, కార్యదర్శి.

---

## ఆత్మబలము.

ఈప్రపంచమును నడపునది పశుబలముకాదు. పిడికెడు ఆత్మబలమునుపట్టి విసరగలిగితిమా, హిమాచలమువంటి మహోన్నత పర్వతము సహితము కూకటివేళ్ళతో పెల్లగిలి ఆర్కిటిక్ మహాసముద్రమునకు పోయి కూలవలసినదే. విశ్వములో ఎక్కడ ఏకార్యము జరిగినను, అది ఆత్మబలప్రభావముననే. భారతీయులయం దాత్మబలము వెలిగిననాళ్ళు వారి నెవరయిన కన్నెత్తిచూడగలిగిరా? పరమ మంగళవిధాతయగు పరమేశ్వరుడు భారతీయుల హృదయరంగములయందు, మరియొకసారి, 'ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్యవరాన్ నిబోధత!' అని మేఘగంభీర భాషణములతో ప్రతిధ్వనించి నిద్రాపరవశములయి యున్న వారి యాత్మలను మేలుకొల్పును గాక!

బ్రాహ్మధర్మ ప్రకాశిక.

# విషజ్వర చరిత్రము.

—:o:—

[శిరిపి ఆంజనేయులు—తెనుగుపండితుడు.]

II

## ౮ ప్రాచ్యదేశము—విప్లవకారణము.

మన దేశమునం దీ వ్యాధి యడుగుపెట్టుటలో నిది నాలవ పర్యాయమని చెప్పవచ్చును. ఇదివఱలో ౧౮౯౦-౯౧-౯౨ సంవత్సరములలో మన దేశము దీని వేడిమి నోర్చియుండెను. ఒకవైపున క్షామమును మఱియొక వైపున విషజ్వరము నావరించుటచే దేశీయులు పెక్కిడుములకు జిక్కి స్రుక్కిరి. మఱియు నసంఖ్యాకములగు నితర వ్యాధులు బలుమఱు భారతదేశము నెదుర్కొనుచునే యున్నది. భారత భూమి యార్థిక విషయములలో నధఃపతనమున బడిపోవుటయే ఈఘోర వ్యాపారమునకు గారణము. నెలకు దలకు గణనకు వచ్చిన రెండు రూప్యముల యాదాయమే యిందులకు బ్రబల నిదర్శన మగుచున్నది. దేశమున ధనికుల కన్నను దరిద్రులే యెన్నియో మడుగు లెక్కుడుగ నున్నారనుటకు బైగణనమే తార్కాణము. ధరలు హెచ్చుట వలన దిన జీవనము సంపాదించుకొనెడి బీదలు తమ కష్టార్జిత ద్రవ్యమునకు జాలినంత యాహారము లభింపమి గడుపు కట్టుకొని క్రమక్రమముగ గృశించి నశించిరి. నెలలకొలది నరకడుపు భోజనమునకే తనిసి, ఉన్నబలము గోలుపోయి శల్యమాత్రావశిష్టులై యున్నవారు సహితమీ వ్యాధిని భరించు శక్తి లేక, దోమలవలె మ్రగ్గిరి; కావున క్షామ ముపవాసమునకును, ఉపవాసము రోగాభివృద్ధికిని, రోగములు దేశదారిద్ర్యమునకును గారణభూతము లగుచున్నవి.

## ౯ అభివ్యాప్తి.

అట్లు బొంబాయి నగరమున గంటిన విషజ్వరము లాహోరు-సిమ్లా-ఢిల్లీ-కరాచి-నాగపురము-రంగూను-కలకత్తా-అలహాబాద్-ఒరిస్సా-చెన్నపురి-బెంగళూరు-మైసూరు-కన్ననూరు-ఉదకమండలము మున్నగు స్థానముల నాక్రమించి, భారత ప్రపంచమున నెండ కన్నెఱుంగని (ఎచ్చటనో మాఱుమూలనుండు) కుగ్రామముల యందు సహితము చొచ్చి చెలరేగెను. మారియు మహామారియు ననుదిన మింతకంటె నధిక నష్టమునకు గారణములుగ నున్నను, మొత్తము మీద చూచినప్పుడు విషజ్వరమునుండి సంభవించెడు నష్టమే యపారమని బోధపడినది. కొన్ని వారములలో నీ వ్యాధివలన గలిగిన జనక్షయ మింతవరకు దేనినుండియు గలిగియుండలేదు. ౧౯౧౮వ అక్టోబరు మాసారంభమునందలి యొకటి రెండు వారములలో స్వస్థానమున బ్రతిదిన మొక్కొక్క పదునేనువందల మొత్తమునకు నొకడువంతున జనిపోయినట్లు బొంబయినగరము సాక్ష్యమిచ్చినది. ఈసందర్భముననే యొక ఫర్లాంగు దూరపరిమితియం దిరువది మొదలు నలువది మందివరకు మరణించినట్లు చెన్నపురము సూచిపరచినది. నడివయస్సుగల స్త్రీపురుషుల మరణసంఖ్య చాల హెచ్చు. కుటుంబములకు కుటుంబములే నాశమందినవి. శవవాహనము మిక్కిలి దుష్కరము కాగా నందుకు (బాలసూరు మున్నగు మండలముల యందు) శకటములు సయిత ముపయోగింపబడినవి. దేశదారిద్ర్యమునకు దోడు దేశీయవైద్యవిద్యకు దగిన గౌరవము-పాలకుల యభిమానమును-శూన్యమగుటయు, వైద్యసాహాయ్యము మిక్కిలి తక్కువయగుటయు, కుగ్రామములలోను సామాన్య పురములలోను నాంగ్లవైద్యశాలలు లేకుండుటయు, విధిలేక జనులేమియు నెఱుగని వైద్యులయాశ్రయము నపేక్షించుటయు, మరియు వారు పథ్యపానాదుల కత్యావశ్యకములైన పదార్థముల గొనలేని వారగుటయు, నన్నియాసలు విడిచి చివరకు స్వభావమునే నమ్ముకొనుటయు, ప్రాచ్యదేశమునందలి మరణముల సంఖ్య తదితర దేశములకంటె మిక్కిలి హెచ్చుటకు గారణమయ్యెను.

## ౧౦ జనాభిప్రాయము.

కష్టపరంపర లిట్లు పైకొని జనవినాశమునకు గారణము లగుడు జనులలో గలవరము హెచ్చెను. మృత్యువు లోకసంహారకార్యమునకై దొరకొనినదని ప్రజలందరు భావింపజొచ్చిరి. ప్రపంచ వినాశార్థమై కంకణము ధరించి జర్మను చక్రవర్తి విషవాయువుల సంతతను బఱపెనని కొందఱును, ప్రళయాంతము దినము లివి యగుట సమస్తవినాశము నొందకతీరదని కొందఱును, శ్రీ పోతులూరి వీరబ్రహ్మముగారు నుడివినట్లు వీరభోగవసంతరాయ డవతరించు తరుణ మిదియైనందున, నేమాత్ర కొకటి నిలుచుట నిక్కమని వేఱుకొందఱును దలంచిరి. పామరజనులలో నిట్టి యసభ్యత వార్తలు దినదినాభివృద్ధి నొందుచుండ గొన్నియెడల నిమ్నజాతులలోని రోగుల నౌషధసేవనమునకు బురికొల్పుటయు దుర్ఘటమయ్యెను.

———

ALINGAM THEISTIC LIBRARY
NO..............

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, ౫, ఫిబ్రివరి, ౧౯౨౧.

# వర్ణభేదము—సౌభ్రాత్రము.

—:o:—

వర్ణభేదము పాటించువారు సర్వజనులను సోదరులవలె చూచుట యసాధ్యమని సామాన్యముగ చెప్పబడుచుండుట యెల్ల రెరింగిన విషయము. పుట్టుకచే తారతమ్యములను కల్పించి అభివృద్ధి పొందుటకు జీవితములో కొందరకు ఏమాత్రము అవకాశమియ్యనట్టి, కుక్కలకంటె, కాకులకంటె కొందరు అతిహీనముగ జూడబడునట్లు చేసినట్టి వర్ణభేదము సౌభ్రాత్రమునకు పరమశత్రువని తలంపబడుటలో నేమి ఆశ్చర్యముండును? సౌభ్రాత్రసిద్ధాంత మనుసరించు వారికిని, జనులందరియెడ సమభావముతో వర్తించువారికిని, వర్ణభేదము పూర్ణముగ త్యజించుట ముఖ్యకర్తవ్యమని నిశ్చయింపబడెను. దేశమున నేకజాతి నిర్మింపగడంగువారు వర్ణభేదమును రూపుమాపక సఫలమనోరథులు కాజాలరని ప్రముఖులచే విశ్వసింపబడెను. ఏవో కారణములు చెప్పుచు వర్ణభేదము నిలువబెట్టజూచువారి మాటలు జనాంగీకారము బడయుటలేదు. వర్ణభేదము కూడదని చెప్పువారెవ్వరైనను వర్ణభేదము మొదట దురుద్దేశముతో నేర్పరుపబడెనని చెప్పుచున్నారా? అట్లు చెప్పకుండుటయె గాక, అది ఆరంభమున సదుద్దేశమునె కలిగియుండెనని సహితము చెప్పుచున్నారు. జన్మనుబట్టి అందరు శూద్రులెయనియు, గుణకర్మల ననుసరించి వారియందు వర్ణభేదము తరువాత నేర్పడుననియు, మనవారు చెప్పుదురు గదా? అట్లు జరగుచున్నదా? అట్టి వర్ణవిభాగము అసహజమని యెవ రనగలరు? కాని మూలోద్దేశము నశించి అస్వాభావిక విభాగములు వెలసి వైషమ్యములు విరోధములు ప్రబలునప్పుడు, వర్ణభేదమును ప్రకృతరూపమున నెవరు సహింపగలరు? దాని సంతరింపజేయుటకె యెల్లరు పాటుపడెదరు. అది వినాశము నొందిన గాని సౌభ్రాత్రము వర్ధిల్లి జాతీయోద్యమము జయము గాంచనేరదు.

మహాత్మా గంధి యొక్కవైపున స్వరాజ్యము తొమ్మిది మాసములలో రావలెనని ప్రబోధించుచు సంకొకవైపున వర్ణభేదముతో రాజీనామా చేసికొనుచున్నాడేమి యని పలువురమనస్సులు కలవరము చెందుచున్నవి. గంధిగారి మాటలు బాగుగ గమనించువారికి వారు ప్రకృతవర్ణభేదమును నిలుప జూచుచున్నారని చెప్పుటకు వలనుపడదు.

"The caste system is not based on inequality, there is no question of inferiority, and so far as there is any such question arising as in Madras, Maharashtra and elsewhere, the tendency should undoubtedly be checked."

"It (untouchability) is a sin of which the sooner Hinduism purges itself, the better it is for itself, if it is to be recognised as an honourable and elevating religion."

వర్ణభేదము అసమత్వము మీద నిలచియుండలేదనియు, హైన్యమునకు సంబంధించిన ప్రశ్నకె అవకాశము లేదనియు, చెన్నరాజధానియందు, మహారాష్ట్రమునందు, ఇతర ప్రాంతములందు అటువంటి ప్రశ్నకు ఎడ ముండినచో ఆబుద్ధిని తప్పక అణచవలెననియు, గౌరవనీయమును ఆత్మోన్నతి సంధాయకమును అగు మతముగ హిందూమతము పరగణింపబడవలెనన్న అది అస్పృశ్యత అను పాపము నెంత త్వరితముగ తొలగించుకొనిన అంత శ్రేయస్కరమనియు పైని పేర్కొనబడిన గంధిగారి వాక్యముల తాత్పర్యము. అసమానత్వము, అస్పృశ్యత ప్రకృతవర్ణభేదమునుండి తీసివేయబడిన అది యెట్టి రూపాంతరము నొందునో గంధిగారె సూచించిరి.

"If caste is a bar to the spread of that spirit (democracy) the existence of five religions in India, Hinduism, Islam, Christianity, Zorastrianism, and Judaism—is equally a bar."

దీనినిబట్టి వర్ణసంఘములును హిందూమహమ్మదీయ క్రైస్తవాది సంఘములవలె నుండుననియు, మతసంఘములు జాతీయత కెట్లు ప్రతికూలములు గావో అట్లె వర్ణసంఘములును కాజాలవనియు వారి యభిప్రాయమైనట్లు స్పష్టపడుచున్నది. ఇప్పటి వికృతరూపముపోయి సహజ స్వరూపముతో వర్ణవిభాగము దేశములో నిలచిన ఏసంస్కర్తకైనను ఆసమ్మతముగా నుండునని తలంచుటకు కారణము గాన్పింపదు. ఏకజాతి

లో వృత్తులను మతములను అనుసరించి వివిధసంఘములుండగూడదని చెప్పువారికి విపరీతవాదమె. గంధిగారు నుడువు ఈక్రింది మాటలు ఇప్పటి కులపద్ధతులేవియు విడువనక్కరలేదను బుద్ధిని కొందరిలో వృద్ధినొందించునని భయపడుచున్నాము.

"The spirit of democracy is not a mechanical thing to be adjusted by abolition of forms. It requires change of the heart."

"Interdrinking, interdining, and intermarriage are not essential for the promation of the spirit of democracy."

భోజన ప్రతిభోజనములు సంబంధ బాంధవ్యములు మున్నగు బాహ్యాచరణములు గాక హృదయ పరివర్తనమె సౌభ్రాతృత్వమునకు ప్రధానమని ఆతీరున గంధిగారు చెప్పుచున్నను, హృదయ పరివర్తనము గలిగిన చాలును, బాహ్యావర్తనమునందు మార్పు అనావశ్యకమని కొందరు భ్రమపడవచ్చును శుష్క బాహ్యాచరణము జూచి ఒకడు ఉదారహృదయుడని చెప్పుటకు వలనుపడమ నిజమె. కాని హృదయము పవిత్రమయిన, పవిత్రజీవనము వెలువడక మానదు; ఆత్మ సమభావమునందు ప్రతిష్ఠితమయిన, సద్వర్తనము అబ్బక పోదు. గంధిమహాత్ముడు పంచమ బాలికను పెంచుకొనెను గదా? అది యెట్లు సంభవమయ్యెను? హీనకులమున పుట్టిన బాలికవిషయమున, వారికి స్పర్శదోషముగాని, దృష్టిదోషముగాని, ఇంక నేదోషముగాని అడ్డురాక అబిడ్డను కన్న కూతుని వలె చూచుకొనుటకు కారణము వారి విశాలహృదయమె గదా? అట్టి మహాత్ముడు.

"I can find no difficulty in considering a Christian or a Mahomedan to be my brother in absolutely the same sense as a blood brother."

ఏకగర్భమున జనించిన సోదరునివలె క్రైస్తవునిగాని మహమ్మదీయునిగాని ప్రేమించుటకు నాకేమాత్రము అసాధ్యముగా లేదని చెప్పిన, వారిమాటలు ఎవరు విశ్వసింపరు? కాని ప్రకృతివర్ణవివక్షతను స్పష్టముగ విమర్శించుచు దానిని సంస్కరించు మార్గములు వారు నిర్ణయించనియెడల, వారి యుద్యమము ద్విధత్వము గాంచజాలదు; వారి యనుచరవర్గమునందె కలతలు ప్రారంభించును. పుట్టుకచే ఏ కులమునకు జెందినను, గంధిగారిని బ్రాహ్మణులలో జేర్పవలెనని యొక ఆంధ్రముఖుడు వ్రాసెను. అట్టి విస్పష్టములగు మార్పులు ఏతీరున కలుగగలవో గంధిగారె తెలుపవలెను.

తొమ్మిది మాసములలోగాను, తొమ్మిదివారములలోగాను, తొమ్మిదిరోజులలోనె స్వరాజ్యము మన దేశమునకు వచ్చిన రావలసినదె. ధనము, విద్య, అధికారము, చూచుకొనియె గాక కేవల జన్మమునుచూచుకొని గర్వించి యితరులు నీచులని భావించువారు అంత త్వరితముగ త్యాగశీలురును, ఉదారవర్తనులును గాకుండ అది యెట్లు సంభవము? త్యాగము, సమభావము అలవడజేసికొనుటకు గంధిమహాత్ముని జీవితమె మార్గప్రదర్శకముగ నున్నది. దేశీయులారా! వట్టి ఆవేశముచే కలుగబోవునది యేమియులేదు. కడుపుమంట వెలిగ్రక్కుటచే కాబోవునది యేమియు నుండదు. హృదయము పదిలపరుపుడు. త్యాగధర్మము చేపట్టుడు. త్రికరణశుద్ధి సిద్ధించిన, స్వరాజ్యము గాక, స్వర్గరాజ్యమును చేకూరును.

## బ్రాహ్మ సమాజము.

### ఆంధ్రబ్రాహ్మమండలి, కాకినాడ.

### కార్యవివరణము, ౧౯౨౦.

ఏబది రూప్యముల నొసంగి రాజమహేంద్రవరము లో హితకారిణి సమాజము వారిచే ఆస్తికసమావేశము అక్టోబరు ౨3 వ తేదిన జరపింపబడెను.

విజయనగర యువజన ప్రార్థన సమాజమునకు ఇంటి అద్దె నిమిత్తము నెలకు నాలుగు రూపాయల చొప్పున అక్టోబరు, నవంబరు, డిశంబరు మాసములకు ఇచ్చుటకు తీర్మానింపబడి మొదటి మాసమునకు రు 4 లు మాత్రమే యియ్యబడెను. సమాజము మండలితో ఎఫిలియేషన్ కూడ చేయబడినది.

విశాఖపట్టణ ప్రార్థన సమాజమునకు ఇంటి అద్దె నిమిత్తము నెలకు అయిదు రూపాయల చొప్పున నవంబరు డిశంబరు మాసములలో ఇయ్యబడెను.

విజ్ఞానవల్లరి యొక్క ప్రతి మాస పత్రికకు అయిదు రూపాయల చొప్పున కొలైనంత వరకు నిచ్చుటకు తీర్మానింపబడి ఆ తీరున నింతవరకును సొమ్ము తత్ప్రవర్తకులగు శ్రీ పాలపర్తి నరసింహముగారి కీయబడెను.

రాజమహేంద్రవర సమావేశమున కేతెంచిన ప్రచారకుల ప్రయాణపు ఖర్చులకు గాను రు. 31—14—0 వ్యయపరుపబడినవి.

లిబరల్ థియాలజి పరీక్షలు జరుపుటకు శ్రీ వేమూరి రామకృష్ణరావుగారు కోరబడిరి. పరీక్షాగ్రంథములు నిశ్చయింపబడి అవి వివిధప్రాంతములందలి విద్యార్థులకు తెలుపబడినవి. రాబోవు ఫిబ్రివరి 6 వ తేదిన పరీక్షలు జరుపబడును. బహుమతులొసంగబడును.

శ్రీ పిఠాపురము రాజాగారి సాహాయ్యమున మండలి పక్షమున పంచమబాలుర విద్యాభివృద్ధికై రు. 208—0—0 సొమ్ము వెచ్చింపబడెను. ఆబాలుర విద్యాబుద్ధులను గూర్చి శ్రీ పమ్మెన వెంకటప్పయ్యగారు విచారించుచున్నారు.

మండలి పక్షమున, ఇప్పుడు శ్రీ పాలావఝ్ఝుల లక్ష్మీనారాయణగారును, శ్రీ రొక్కం బాలకృష్ణరావుగారును ప్రచారకులుగా నున్నారు. బాలకృష్ణరావుగారు జూలై వరకు బరంపురమునందు, తరువాత విశాఖపట్టణమునం దుండి ఆ ప్రాంతములందలి సమాజముల దర్శించుచు బ్రాహ్మధర్మ వ్యాపనమునకై పాటుపడుచున్నారు. లక్ష్మీనారాయణగారు రాజమహేంద్రవర వితంతు శరణాలయమునం దుండి అందలి పనులను చూచుచున్నారు.

మండలివారిచే కోరబడి వేమూరి రామకృష్ణరావుగారును, కామరాజు హనుమంతరావుగారును రామమోహన సంవత్సరోత్సవమునందు పాల్గొనుటకు విశాఖపట్టణమునకు వెళ్లిరి. హనుమంతరావుగారి కయిన ప్రయాణపు ఖర్చులు మండలివారె భరించిరి. గుంటూరు జిల్లాలో ప్రచారము గావించుచున్న పా. నరసింహముగారి కీ విధమునను రు 4—0—0 ఇయ్యబడెను. మండలి ప్రచారకులు గాని యితరులు మండలి యనుమతిపై ప్రచారము గావించునప్పుడు వారి ప్రమాణమున కగు ధన వ్యయమును భరించుటకు మండలి తీర్మానించుకొనినది. ఇతర ప్రచారకులును సమాజికులును ప్రచారమునకై కొంత కాలము వినియోగింప ప్రార్థితులు.

---

## శ్రీ పాలపర్తి నరసింహముగారు.

౧౯౧౯ సంవత్సరం అక్టోబరు మొదలు మూడు మాసములలో చేసిన పనియొక్క సంగ్రహ నివేదన.

ఉపాసనా ప్రసంగములు :— రాజమహేంద్రవరమున జరిగిన ఆస్తిక సమావేశ సందర్భమున అక్టోబరు ౨౩ వ తేదిన బ్రాహ్మసమాజ స్వరూపమును గూర్చి ఒక ఉపన్యాసమును గావించిరి. మరునాడు ప్రార్థనా సమాజమందిరమునందు ఉపాసనను సలిపిరి. గుడివాడ, కౌతరం, బందరు, బెజవాడ, పెదపాలెం, పేరకలపూడి, చీరాల, బాపట్ల, ప్రదేశములలో ఉపన్యాసములను, ఉపాసనలను గావించిరి. శ్రీ చ. దుర్గాప్రసాదరావుగారి యింట కుటుంబోపాసన సలిపిరి. యథాప్రకారముగా గుంటూరు ప్రార్థనసమాజమునందును, యువజన భ్రాతృసమితియందును ఉపాసనల సలిపిరి.

రచనలు :— 'విద్యార్థుల ముచ్చటలు', 'మృతులైనవారితో సంభాషణ', 'భక్తి—సేవ', 'నాల్గు మహాభ్రమలు' అను విషయముల గూర్చి వ్యాసములను అప్పుడప్పుడు ప్రార్థనలను మహావాక్యములను ధర్మసాధనికివ్రాసిరి. వీరేశలింగముగారిని గూర్చి ఒక చిన్న జీవనచరిత్రను రచించిరి.

బ్రహ్మజ్ఞాన బహుమతీపరీక్షలు :— ఈపరీక్షకు పోదలచిన అభ్యర్థులకు తత్పరనీయ గ్రంథములను బోధించిరి.

ఇతరములు :— సేవసమితికిని, ఇస్లామియా నైటుస్కూలుకును కార్యదర్శిగా పనిచేసిరి.

విజ్ఞానవల్లరీ పుష్పమాలలో వరకట్నములను గూర్చియు, దైవచింతను గూర్చియు వ్యాసముల ప్రకటింపజేసిరి.

---

౯౧ వ బ్రహ్మోత్సవ సందర్భమున యువజన భ్రాతృసమితి వారిచే శ్రీకృష్ణ దివ్యజ్ఞాన సమాజమందిరమునందు పుష్య బహుళ పాడ్యమి సోమవారమునాడు ప్రత్యేక బ్రహ్మోపాసన యేర్పాటుచేయబడెను. తత్సమయమున పాలపర్తి నరసింహముగారు యుపాసన గావించి 'శాంతి' ని గూర్చి ప్రసంగించిరి.

కార్యాంతరమున గుంటూరు పురమున కేతెంచిన శ్రీ వేమూరి రామకృష్ణారావు ఎమ్. ఎ. ఎల్. టి. గారు ప్రార్థనసమాజమునందు ౯—౧—౨౧ తేదిన యుపాసన సలిపి మానవునికిని దేవునికిని గల సంబంధమును గూర్చి మనోహరమైన ప్రసంగము గావించిరి.

* ప్రత్యేక ఆహ్వానముపై శ్రీమతి జ్ఞానాంబగారు బెజవాడనుండి గుంటూరునకు విచ్చేసి ౯—౧—౨౧ తేదిన భక్తిని గూర్చి స్త్రీలకొక చక్కని యుపన్యాసమిచ్చి మానసికారాధన నిమిత్తమొక స్త్రీ సమాజముండుట ఆవశ్యకమని నచ్చచెప్పి అట్టి ఒక సమాజమును నెలకొల్పిరి. శ్రీమతి గోగులపాటి సత్యభామగారు తత్సమాజమునకు కార్యదర్శినిగా నేర్పాటుచేయబడిరి. దైవానుగ్రహమున ఈసమాజము వర్ధిల్లుగాక !

---

## విజ్ఞానవల్లరి.

—:o:—

ఈ కరపత్రముల ప్రచురము నిమిత్తమై కాకినాడ ఆంధ్ర బ్రాహ్మమండలివారు పుష్పమునకు రు ౫—౦—౧ ల చొప్పున సహాయము చేయుటకు దయాపూర్వకముగా సమ్మతించిరి. కాని యీకొలది మొత్తముతో పని నెరవేరనేరదు. వేలకొలదిగా అచ్చొత్తించి ఆంధ్రదేశము యొక్క నల్గడల ఉదారాభిప్రాయములను వ్యాపింపజేయవలెను. మత సాంఘిక నైతిక విషయములలో ఆంధ్రదేశము అభివృద్ధి గాంచవలెనని కోరెడు ఆంధ్రులెల్లరు తమ శక్తికొలది ధనసాహాయ్యము చేసి మా కార్యసాఫల్యమునకు తోడ్పడవలయునని వినయపూర్వకముగా వేడుచున్నాము. కొన్ని సమాజముల పేరిటను, కొందఱు పెద్దమనుష్యుల పేరిటను ఈ కరపత్రములు పంపబడుచున్నవి. అవి తమకు అందుచున్నట్లును, వానిని తాము సద్వినియోగము చేయుచున్నట్లును దయచేసి ఈక్రింది చిరునామాకు తెలుప ప్రార్థితులు. ఎక్కువ ప్రతులు గావలసినచో దయచేసి వ్రాయుడు.

అరండలుపేట, గుంటూరు.

పా. నరసింహము,
విజ్ఞానవల్లరి ప్రవర్తకుడు.

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work*
*in*
**English & Telugu**
*Promptly and Neatly*
*executed.*

**CHEAPEST HOUSE**
**For School Books and Stationery etc.,**

# READY FOR SALE.

**S. S. L. C. Public Examination 1921.**

(1) Selections in English Prose & Poetry FOR DETAILED STUDY Complete Book Price Rs. 0-10-0.

(2) S. S. L. C. Telugu Text Book For A. and C. Group. For Detailed Study Price Rs. 1-0-0.

**S. S. L. C. Public Examination 1922.**

English Non-detailed Text Books. Anounced in advance to be used for V Form, in the Year 1920—21.

(1) Parables from Nature by Margaret Gatty. 0-12-0.

(2) Settlers in Canada by Captain Marryat. 0-11-0.

**T. P. VENKAYYA,**
**Book-Seller etc.,**
*COCANADA.*

## కేసరి—పత్రత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టకాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మ వ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. :. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్యసన్ని జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేధ ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజాపూరు.

23. కేశసువాసిని:—ఈ తైలము వెంట్రుకలు పెరుగుటకై మేలైన సుగంధ వాసన ద్రవ్యములతో చేర్చి తయారు చేయబడినది. దీనిని వుపయోగించిన యెడల కండ్లకు అతిసౌఖ్యము కలుగును. కనురెప్పవద్దను మీసము వద్దనుండు వెంట్రుకలు మిక్కిలి బాగా పెరుగును. చుండు మొదలైనవి నిలిచి అతి త్వరలో పెరుగును. మిక్కిలి వాసనగల తైలము. బుడ్డి 1 కి రూ 1-0-0, వి. పి. చార్జి రెండు సీసాలవరకు అణాలు 7 ప్రత్యేకము.

24. రక్షామృతం:—ఈ చూర్ణము మిక్కిలి అపూర్వమూలికల చేర్చి చేయబడినది. కాఫీ, తేయాకు వీటికి బదులుగా యెల్లప్పుడున్ను వుపయోగించవచ్చును. కాఫీ, తేయాకు వీటికి కల్గిన దుర్గుణములు ఈ రక్షామృతమునకు లేదు. చిన్నబిడ్డలు మొదలు వృద్ధులవరకు వుపయోగపరచవచ్చును. జ్వరం, జబ్బు, కలరా, గర్భప్రసవం మొదలగు అసందర్భములలోకూడా పైచెప్పిన చూర్ణమును పాలులో చేర్చియయినా, లేక చేర్చకనైనా సమయానికి తగినటు వుపయోగించిన యెడల పైజాడ్యమును బొత్తిగామాన్పి సంతోషము నిచ్చును. పిత్తవాయువు, క్షయం, అజీర్ణము, తలనొప్పి వీటిని తత్క్షణం పోగొట్టును. రక్తము శుద్ధిపరచి ధాతుపుష్టి కలిగించి, దేహారోగ్యమును కలుగజేయును. అజీర్ణము అగ్నిమాంద్యము, మూత్రరోగము, యిట్టిరోగములను మిక్కిలి అపూర్వ ఔషధము. దీనిని తరుచుగా వుపయోగించినయెడల మధుమూత్రరోగములు గలవారికి నీరులోనుండు తీపును తగ్గించి నీరును శుద్ధపరచి క్రమేణ సౌఖ్యము కలుగజేయును. పరీక్షచేయువారికి, వుద్యోగమునను, వకీళ్ళకు, ప్లీడర్లకు, అందరికిని, కాఫీ, తేయాకు త్రాగుటకు సమ్మతము. లేనివారికి దీన్ని ఆనందముతో పుచ్చుకొనుటకున్ను, మనసుకున్ను, రక్షామృతం రమ్యముగానుండును. 20 రోజులు వుపయోగించుటకు చాలినంత చూర్ణము డబ్బి 1 కి క్రయం అణాలు 6, వి. పి. ఖర్చులు అణాలు 8 ప్రత్యేకం. అగ్రూపాము ముందుగా పంపువారికి వక డబ్బి పాకులు వుచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనే వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, జెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రిరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.



శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్‌వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రియింపబడును. ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎస్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు.' } జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


**V. P.** *Rs.* *As.* **To M. R. Ry.**



61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School